## రామానుజన్ గణిత పోటీల్లో విజేతలకు...

# రేపు బహుమతి ప్రదానం

రామచంద్రపురం టౌన్, డిసెంబరు18 (న్యూస్‌టుడే): రామానుజన్ గణిత గ్రంథాలయ సంస్థ నిర్వహించిన 20వ రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో జిల్లా స్థాయి విజేతల వివరాలను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వి.వి సత్యనారాయణ శుక్రవారం వెల్లడించారు. విజేతలు వీరే.... 5వ తరగతి విభాగంలో పి.వి ఉదయశ్రీ (ప్రగతి, కాకినాడ), ఎం.స్వరూప (ఎమ్.ఎస్.ఎన్, కాకినాడ), 6వ తరగతి విభాగంలో త్విషాసార్వి (చైతన్యటెక్నో, మండపేట), ఎం.ఆదిత్య శ్రీరామ్(జడ్పీ పాఠశాల, వాడపాలెం), కె.గణేష్ (చైతన్యటెక్నో, కాకినాడ), 7వ తరగతి విభాగంలో ఎం.వి.వికాస్ (కేకేఆర్, రాజమండ్రి), వై.ఎస్.రోహిత్( గౌతమి, రాజమండ్రి), 8వ తరగతి విభాగంలో పి.ఎస్.ఎస్.శిరీష (ప్రగతి, కాకినాడ), ఎ.ఆదిత్యరెడ్డి (ఆదిత్య, కాకినాడ), 9వ తరగతి విభాగంలో వై.యశ్వంత్ (భాష్యం, రాజమండ్రి), కె.నిఖిలేశ్వర్ (ప్రగతి, కాకినాడ), 10వ తరగతి విభాగంలో ఎస్.దేవిరాజ్ (ప్రగతి, కాకినాడ), పి.అన్వేష్ (ప్రతిభ, రాజమండ్రి), వై.ఎఫ్.నోబుల్ (కేకేఆర్, రాజమండ్రి).

## రేపు బహుమతి ప్రదానం

ఈ నెల 20న రామానుజన్ జయంత్యుత్సవం సందర్భంగా స్థానిక గణిత శాస్త్ర గ్రంథాలయ ఆవరణలో ప్రత్యేక సదస్సు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామని కె.వి.వి.సత్యనారాయణ, కార్యదర్శి ఎం. నాగార్జున తెలిపారు. ఈ సదస్సులో ప్రొఫెసర్ వి.కన్నన్‌కు డా.సంజీవరాయశర్మ గణిత అవార్డు అందజేస్తామన్నారు. అలాగే రామానుజన్ జీవిత చరిత్రను బుర్రకథ రూపంలో చెప్పేందుకు గొర్రెల రాము బృందం సిద్ధంగా ఉందని చెప్పారు.